క్లుప్తంగా

సీపీని కలిసిన ఐఎంఏ సభ్యులు



నిజామాబాద్‌నాగారం: ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) ఆధ్వర్యంలో శనివారం సీపీ కార్యాలయంలో సీపీ కల్మేశ్వర్‌ను సభ్యులు కలిశారు. ఇటీవల జరిగిన ఘటనలో వైద్యుడికి వచ్చిన బెదిరింపు కాల్స్‌ను నిరసిస్తూ వినతి అందజేశారు. ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ దామోదర్‌రావు, ప్రధాన కార్యదర్శి కె.శ్రీశైలం మాట్లాడుతూ.. ఇటీవల ఆస్పత్రిలో జరిగిన ఘటనకు సంబంధించి బెదిరింపు చర్యలకు పాల్పడిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని, రక్షణ కల్పించాలని కోరారు. ఐఎంఏ సభ్యులు డాక్టర్ ఏలేటి రవీంద్రరెడ్డి, డాక్టర్లు కవితారెడ్డి, అయ్యప్ప చంద్రశేఖర్, ప్రజ్ఞ, అనుమల్ల సత్యనారాయణ, రాంమోహన్ రావు, వినోద్ కుమార్ గుప్తా, వినయ్ కుమార్ ధన్‌పాల్, విశ్వ తేజ, హర్ష గౌడ్, భండారి సుజాత, ప్రియాంక, తదితరులున్నారు.

జీజీహెచ్‌లో క్యూఆర్ కోడ్

నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి(జీజీహెచ్)లో క్యూ ఆర్ కోడ్ ద్వారా ఓపీ సేవలు శనివారం ప్రారంభించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ ప్రతిమా రాజ్ మాట్లాడుతూ...ఓపీ కోసం వరుసలో నిలబడే వారు ఏబీడీఎం అనే యాప్ ద్వారా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వచ్చిన క్యూ నెంబర్‌ను ఓపీ కౌంటర్‌లో చెబితే ఓపీ కార్డు జారీ చేస్తామన్నారు.

నియామకం



ఖలీల్‌వాడి: కాంగ్రెస్ పార్టీ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ప్రవీణ్ కుమార్ గౌడ్‌ను నియమిస్తూ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగరాజు గౌడ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. నాపై నమ్మకంతో పదవిలో నియమించినందుకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కల్లుగీత కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి పరిష్కరిస్తానని తెలిపారు.

కూటమి అభ్యర్థులను ఓడించండి

ఖలీల్‌వాడి: ఎన్డీయే కూటమిని ఓడించి, ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సీపీఐ(ఎం-ఎల్)న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు వేములపల్లి వెంకటరామయ్య కార్యకర్తలకు ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం పార్లమెంటు ఎన్నికల సందర్భంగా నిజామాబాద్ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య అధ్యక్షతన నిజామాబాద్ నగరంలో కోటగల్లి ఎన్ఆర్ భవన్‌లో జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ..ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మోదీ విస్మరించారన్నారు. ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక బీజేపీ, మోదీ పాలనకు చరమగీతం పాడాలన్నారు. న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి దాసు, జిల్లా నాయకులు వేల్పూర్ భూమయ్య, నీలం సాయి బాబా, గౌతమ్ మాట్లాడారు. నాయకులు పరుచూరి శ్రీధర్, సూర్యశివాజీ , భూమన్న, తదితరులు పాల్గొన్నారు

లైసెన్స్‌డ్ ఎలక్ట్రీషియన్లకు ప్రాధాన్యత ఇవ్వండి



నిజామాబాద్‌నాగారం: ప్రభుత్వం ద్వారా లైసెన్స్ పొందిన ఎలక్ట్రీషియన్లను మాత్రమే ప్రజలు, తమ గృహ, వ్యాపార సముదాయాల ఎలక్ట్రిక్ పనులకు వాడుకోవాలని నిజామాబాద్ టౌన్ గవర్నమెంట్ లైసెన్స్‌డ్ ఎలక్ట్రికల్ వైర్‌మెన్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు హనుమంతరావు కోరారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. తాము కొన్ని సంవత్సరాలుగా ప్రైవేట్, ప్రభుత్వ సంస్థలలో పని చేస్తూ జీవనం సాగిస్తున్నామని, కానీ తమకు ప్రభుత్వం ద్వారా ఎలాంటి ఆధారం కానీ ఉండటం లేదన్నారు. లైసెన్స్ లేకుండా కొంతమంది ఎలక్ట్రీషియన్‌గా అవతారం ఎత్తి పనులు చేస్తున్నారని, నాణ్యత ప్రమాణాలు పాటించకుండా పనిచేస్తూ ఎలక్ట్రిషన్ వృత్తికి మచ్చ తెస్తున్నారన్నారు. ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

'చిగురింతలు' పుస్తకావిష్కరణ



నిజామాబాద్‌అర్బన్: ఇందూరు జిల్లా బాల సాహిత్య వేదిక ఆధ్వర్యంలో స్థానిక హరిచరణ్ పాఠశాలలో శనివారం చింతల శ్రీనివాస గుప్తా రచించిన 'చిగురింతలు' పుస్తకావిష్కరణ సభ సంస్థ అధ్యక్షుడు డాక్టర్ కాసర్ల నరేశ్ రావు అధ్యక్షతన ఘనంగా జరిగింది. డా.అమృతలత మాట్లాడుతూ.. చిగురింతలు నేటి బాలలకు దిక్సూచిగా నిలుస్తుందన్నారు. అనంతరం ముఖ్య అతిథి వీఆర్ శర్మ ప్రసంగించారు. బోర్గాం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్, ఇందూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

దళిత రాబంధులు

- అమాయకుల వద్ద రూ.లక్షల్లో కమీషన్‌లు దండుకున్న వైనం
- పథకం రాకపోవడంతో.. డబ్బులు వెనక్కి ఇవ్వకుండా ముప్పుతిప్పలు పెడుతున్న ప్రజాప్రతినిధులు



నిజామాబాద్‌నాగారం: అమాయక దళితులకు దళితబంధు ఇప్పిస్తామంటూ ముందుస్తుగానే కార్పొరేటర్లు, వారి భర్తలు, మరో మాజీ ప్రజాప్రతినిధి తమ్ముడు రూ.లక్షల్లో వసూళ్లు చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఓడిపోవడంతో దళిత బంధు ఆగిపోయింది. తీసుకున్న డబ్బులు వెనక్కి ఇవ్వాలంటూ బాధితులు ప్రదక్షిణలు చేస్తూనే ఉన్నారు. ఇదిగో.. అదిగో అంటూ కాలం వెళ్లదీస్తూ వస్తున్నారు.. చివరికి విసిగిపోయిన బాధితులు గత ఆదివారం ఖలీల్‌వాడీ కార్పొరేటర్ భర్త ఇంటికి వెళ్లి మరీ ఆందోళన చేపట్టడంతోనే మళ్లీ హాట్‌టాపిక్‌గా మారిపోయింది. రాష్ట్రవ్యాప్తంగా దళితబంధు పేరుతో పెద్ద ఎత్తున అప్పటి ప్రభుత్వం దగా చేసింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దళిత బంధులో పెద్ద ఎత్తున కమిషన్ తీసుకుంటున్నారని అప్పటి సీఎం కేసీఆర్ బహిరంగంగానే చెప్పి పద్ధతి మార్చుకోవాలని సీరియస్‌గా వార్నింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే. రెండో విడత దళిత బంధు నిజామాబాద్ అర్బన్‌లో కార్పొరేటర్లకు, వారి భర్తలకు, మాజీ ప్రజాప్రతినిధి తమ్ముడికి పంట పండింది. ఒక్కో దళిత బంధు యూనిట్ ఇప్పించడానికి రూ. 3లక్షల వరకు వసూలు చేశారు. అమాయకుల వద్ద రూ.5 లక్షల వరకు వసూలు చేశారు. నగరంలో సుమారు 600 యూనిట్ల దళిత బంధు కోసం లబ్ధిదారులు వద్ద రూ.15 కోట్లకు పైగా కమీషన్‌ల పేరిట వసూలు చేసినట్లు ఆరోపణలున్నాయి.

ఖలీల్‌వాడి వసూల్ రాజాగా చెలామణి..

ఖలీల్‌వాడి ప్రాంతంలో ఆస్పత్రులు ఉండటంతో కార్పొరేటర్ భర్త వసూల్‌రాజాగా చెలామణి అవుతున్నారు. బీజేపీ నుంచి గెలిచిన ఆ కార్పొరేటర్ వసూళ్లకు ఇబ్బంది అవుతుందని గమనించి, బీఆర్ఎస్‌కి మారారు. ప్రతినెలా ఆస్పత్రుల నుంచి వసూళ్లు తీసుకోవడానికి మరింత అండగా దొరికింది. కొత్త ఆస్పత్రులు ప్రారంభించినా రూ.లక్షల్లో కమీషన్లు ఇవ్వాల్సిందే లేకుంటే అంతే సంగతి.

కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి సారిస్తే..

దళిత బంధు పేరిట బాధితులు అందరు మోసపోయారు. రూ.లక్షల్లో కమిషన్‌లు దండుకున్నారు. దళిత బంధు ఎలాగు రాకపాయే కనీసం తీసుకున్న డబ్బులు వెనక్కి ఇవ్వాల్సి ఉన్నా బాధితులను ముప్పుతిప్పలు పెడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దీనిపై దృష్టి సారించాలని బాధితులు కోరుతున్నారు.

కార్పొరేటర్ భర్త ఇంటి వద్ద ఆందోళనతో తెరమీదకి..

బీఆర్ఎస్ ఎన్నికల్లో ఓడిపోవడంతో కమీషన్లు తీసుకున్న కార్పొరేటర్లు, వారి భర్త, ప్రజాప్రతినిధి తమ్ముడిపై ఒత్తిడి ప్రారంభమైంది. ఇప్పటికే కొంతమందికి డబ్బులు తిరిగి ఇచ్చేశారు. మరి కొందరికి రూ.3 లక్షలకు గాను రూ.2 లక్షలు ఇచ్చి రూ.1లక్ష వరకు నొక్కేశారు. దళిత బంధు బాధితులు నాలుగు నెలలుగా తిరుగుతూ డబ్బులు వసూళ్లు చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. కమిషన్లు తీసుకున్న రాబంధులు మాత్రం బాధితులను ముప్పుతిప్పలు పెడుతన్నారు.

కాషాయ జెండా ఎగరడం పక్కా



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్



హస్నేన్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న బీజేపీ నేతలు

– ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా

సుభాష్‌నగర్: నిజామాబాద్ గడ్డపై మరోసారి కాషాయ జెండా ఎగరడం పక్కా అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ధీమా వ్యక్తం చేశారు. శనివారం నగరంలోని బీజేపీ కార్యాలయంలో 34వ డివిజన్ బీఆర్ఎస్ కార్పొరేటర్ బూర్గుల కల్పనతోపాటు మాజీ కార్పొరేటర్ చంద్రభూషణ్, నాయకులు కై రంకొండ మురళీ, గుండా సతీష్, నల్ల గంగాధర్ బీజేపీలో చేరారు. వారికి పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ కాషాయ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ బానిస సంకెళ్లు తెంచుకుని, నరేంద్ర మోదీ నాయకత్వంలో వికసిస్తున్న దేశాభివృద్ధిలో భాగస్వాములు అయ్యేందుకు పార్టీలో చేరుతున్నారని తెలిపారు. దేశంలో ప్రజలందరూ రామ, మోదీ నామ జపం చేస్తున్నారని, కేంద్రంలో మరోసారి మోదీ సర్కారు కోసం రాముడ్ని వేడుకుంటున్నారని పేర్కొన్నారు. ఒక్క అవినీతి మరక లేకుండా సుపరిపాలన అందిస్తున్న మోదీ, అర్వింద్‌లను గెలిపించాలన్నారు. జిల్లా అధ్యక్షుడు దినేష్ మాట్లాడుతూ.. దేశం మొత్తం నరేంద్ర మోదీ వైపు చూస్తుందన్నారు. మల్లేష్ బీజేపీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. నాయకులు, కార్పొరేటర్లు న్యాలం రాజు, మల్లేష్ యాదవ్, నాగోళ్ల లక్ష్మీనారాయణ, నారాయణ యాదవ్, ప్రమోద్, అంబదాస్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

అర్వింద్‌కు మద్దతుగా ప్రచారం

సిరికొండ: హస్నేన్‌నగర్‌లో ఎంపీ ధర్మపురి అర్వింద్‌కు మద్దతుగా బీజేపీ నాయకులు శనివారం ప్రచారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం పేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వారు ప్రజలకు వివరించారు. పార్టీ మండలాధ్యక్షుడు అల్లూరి రాజేశ్వర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి నక్క రాజేశ్వర్, రామస్వామి, రంజిత్‌రెడ్డి, సంజీవ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పే అవకాశమొచ్చింది



ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గణేశ్ గుప్తా



జక్రాన్‌పల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

- బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్

నిజామాబాద్‌నాగారం: కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పే అవకాశం మళ్లీ వచ్చిందని మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా అన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ గెలుపు కోసం శనివారం నగరంలోని 41వ డివిజన్ చంద్రశేఖర్‌కాలనీలో ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి, అనుభవజ్ఞుడు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రుణమాఫీ ఇస్తామనడం, దేవుళ్లపై ఒట్లు వేయడం అబద్ధాల రేవంత్ రెడ్డికే సాధ్యమన్నారు. ఎంపీ అరవింద్ మాటలకు తప్ప దేనికి పనికి రాడన్నారు. కార్యక్రమంలో మేయర్ నీతూ కిరణ్, షేక్ అహ్మద్, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లిలో..

జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలో శనివారం బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థిగా బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నట్ట బోజన్న, మండల కో–ఆప్షన్ సభ్యుడు అక్బర్‌ఖాన్, నాయకులు అఖిలేష్ పాల్గొన్నారు.

మతం పేరిట బీజేపీ రాజకీయం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

ఖలీల్ వాడి: మతం పేరిట బీజేపీ రాజకీయం చేస్తుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని సందీప్ గార్డెన్స్‌లో మహిళా సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీలను అందిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలెండర్, గృహజ్యోతి ద్వారా 200 యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా అందిసదతున్నామని చెప్పారు. కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నేత డాక్టర్ కవితారెడ్డి తదితరులున్నారు.

'పేదవారికి వజ్రాయిధం లాంటిది'

నిజామాబాద్‌నాగారం: సమాచార హక్కు(స.హ) చట్టం అనేది పేదవాడికి ఒక వజ్రాయుధం లాంటిదని, ప్రతి పౌరుడు ఈ చట్టాన్ని వినియోగించుకోవాలని స.హ చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం పేర్కొన్నారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో స.హ చట్టం, హ్యూమన్ రైట్స్ హెల్ప్ అసోసియేషన్ ప్రతినిధుల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న సలీం మాట్లాడుతూ.. పారదర్శకత, జవాబుదారీతనం ఈ చట్టం ముఖ్య ఉద్దేశమన్నారు. హ్యూమన్ రైట్స్ హెల్ప్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షుడు సాహిల్ ఖాన్ మాట్లాడుతూ.. ప్రతి పౌరుడు మానవ హక్కుల గురించి తెలుసుకోవాలన్నారు. మొహమ్మద్ సిరాజ్‌ను హ్యూమన్ రైట్స్ హెల్ప్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. స.హ చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర సలహాదారులు డాక్టర్ జి.హనుమంతు, ఎం చంద్రశేఖర్, నిజామాబాద్ జిల్లా మహిళా అధ్యక్షులు షబానా, రాష్ట్ర మహిళ అధ్యక్షులు నూర్జహాన్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని గద్దె దించాలి

తెయూ(డిచ్‌పల్లి): ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి పదేళ్ల పాలనలో నిరుద్యోగ యువతను మోసం చేసిన ప్రధాని నరేంద్రమోదీని ఈ సారి ఎన్నికల్లో గద్దె దించాలని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు వరదబట్టు వేణు రాజ్ పిలుపునిచ్చారు. శనివారం తెలంగాణ యూనివర్సిటీ సెంట్రల్ లైబ్రరీ వద్ద ఎన్ఎస్‌యూఐ ఉపాధ్యక్షుడు బానోత్ సాగర్ నాయక్ ఆధ్వర్యంలో మొహబ్బత్ కీ దుకాణ్ కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన యువ, న్యాయ గ్యారంటీలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా వేణురాజ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వలేకపోతే కనీసం ప్రైవేట్ కంపెనీలను ప్రోత్సహించి వాటి ద్వారా అయినా ఉద్యోగాలు కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ బడా బాబులకు దేశాన్ని దోచిపెట్టిందని విమర్శించారు. రూరల్ అధ్యక్షుడు ఆశిష్, ఉపాధ్యక్షుడు రమణ, ఆర్మూర్ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు శశి, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌తో అప్రమత్తంగా ఉండాలి

మోపాల్: వినియోగదారులు, రైతులు విద్యుత్‌తో అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదాలకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాన్స్‌కో ఏఈ బాబా శ్రీనివాస్ సూచించారు. శనివారం న్యాల్‌కల్, సిర్‌పూర్ గ్రామాల్లో విద్యుత్ భద్రతా వారోత్సవాలు నిర్వహించారు. వారోత్సవాలకు సంబంధించి వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం బాబా శ్రీనివాస్ మాట్లాడుతూ...ఎండ వేడిమికి విద్యుత్ తీగలు తెగిపోయి ఉంటాయని తెలిపారు. ఆకస్మికంగా వెళ్లి తెగిపోయిన తీగలను తాకి ప్రమాదాలకు గురి కావొద్దని పేర్కొన్నారు. సిబ్బంది సంతోష్, ఫకీరా, రవీందర్, కృష్ణ, రైతులు పాల్గొన్నారు.

డి-5 సెక్షన్ పరిధిలో..

నిజామాబాద్‌నాగారం: విద్యుత్ భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం డి–5 సెక్షన్ పరిధిలో ఏడీఈ టౌన్–2 తోట రాజశేఖర్ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజులు పోతే లైన్‌మన్‌కు గానీ ఏఈకి గాని ఫోన్ చేసి తెలపాలన్నారు. అంతే గానీ స్వతహాగా ఫ్యూజులు వేయడానికి ప్రయత్నం చేయొద్దన్నారు. నాణ్యమైన ఐఎస్ఐ మార్కు, స్టార్ మార్కు గల విద్యుత్ పరికరాలు వాడాలన్నారు. ఏఈ అసరుద్దీన్, లెన్ ఇన్‌స్పెక్టర్ వాసు, లైన్‌మెన్ ప్రేమ్ దాస్, రైతులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు అందరికి ఆదర్శం



నిజామాబాద్‌నాగారం: ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు అందరికి ఆదర్శమని సంస్థ సభ్యుడు పవన్ కేడియా పేర్కొన్నారు. నగరంలోని హరిచరణ్ మార్వాడీ విద్యాలయంలోని సమావేశం మందిరం శనివారం ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ సభ జరిగింది. ముఖ్య అతిథిగా పవన్ కేడియా హాజరై జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించి మాట్లాడారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. గౌరవ అధ్యక్షుడిగా లక్కంపల్లి సంజీవ్‌రావు, అధ్యక్షుడిగా చిట్టిమిల్ల హరిప్రసాద్, ఉపాధ్యక్షులు వాల బాలకిషన్, సుమీల శర్మ, దారం గంగాధర్, పంచరెడ్డి లక్ష్మణ్, పసునూరి వినయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి డా.మద్దుకూరి సాయి బాబు(ఇందూరు యువత వ్యవస్థాపకులు), తదితరులను ఎన్నుకున్నారు.

కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం

- బీఆర్ఎస్‌కు పదేళ్లు అధికారమిస్తే రాష్ట్రాన్ని దోచుకున్నారు
- బీజేపీ విధానం మత విద్వేషాలు రెచ్చగొట్టడమే
- కాంగ్రెస్ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి



మాట్లాడుతున్న జీవన్ రెడ్డి, పక్కన భూపతి రెడ్డి



గన్నారంలో కూలీలతో మాట్లాడుతున్న నేతలు

ధర్పల్లి: కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు సామాజిక న్యాయం చేకూరుతుందని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డితో కలిసి కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్నారు. ముందుగా తెలంగాణ తల్లి విగ్రహం నుంచి ధర్నా చౌక్ వరకు రోడ్ షో నిర్వహించారు. అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రాణహిత చేవెళ్ల 21వ ప్యాకేజీ పనులను పాత డిజైన్ ప్రకారమే పూర్తి చేసి నిజామాబాద్ రూరల్ నియోజకవర్గానికి సాగునీరు అందిస్తామన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మరిన్ని సంక్షేమ పథకాలు అమలుచేసి పేద ప్రజలకు బాసటగా నిలుస్తామని వ్యాఖ్యానించారు. బీజేపీకి ఎలాంటి ఆర్థిక విధానం లేదని సమాజంలో మత విభేదాలు రెచ్చగొట్టడమే వారి విధానమని అన్నారు. బీఆర్ఎస్‌కు ప్రజలు పదేళ్లపాటు అధికారమిస్తే రాష్ట్రాన్ని దోచుకున్నారని విమర్శించారు. ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, పీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్ రెడ్డి, అరికెల నర్సారెడ్డి, మనోహర్ రెడ్డి, ఆర్మూర్ బాలరాజ్, చెలిమెల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

సిరికొండకు 21వ ప్యాకేజీ ద్వారా సాగు నీరు

సిరికొండ: సిరికొండ మండలానికి ఎంపీగా గెలిచిన ఏడాదిలోగా 21వ ప్యాకేజీ ద్వారా సాగు నీరు అందేలా చూస్తానని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి హామీ ఇచ్చారు. మండల కేంద్రంలో శనివారం రాత్రి నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. ఆగస్టు 15లోగా రేషన్ కార్డు లేని వారందరికి కార్డులు ఇస్తామన్నారు.

జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

జక్రాన్‌పల్లి: కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ శనివారం జక్రాన్‌పల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మాజీ సర్పంచ్ నర్సారెడ్డి, పార్టీ మండల యూత్ అధ్యక్షుడు సొప్పరి వినోద్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు అక్బర్‌ఖాన్, రహమత్ అలీ పాల్గొన్నారు.

సిరికొండలో నేతల ప్రచారం

సిరికొండ: కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ నాయకులు కోరారు. కొండాపూర్, తూంపల్లి, కొండూర్ తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం శనివారం నిర్వహించారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు బాకారం రవి, తదితరులు పాల్గొన్నారు.

ఇందల్వాయిలో..

ఇందల్వాయి: కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డిని గెలిపించాలని కాంగ్రెస్ మండల నాయకులు ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి శనివారం ప్రచారం చేశారు. గన్నారం, సిర్నాపల్లి, ఇందల్వాయి, మేఘ్యానాయక్ తండాల్లో వారు ప్రచారం నిర్వహించారు. చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్‌ని గెలిపించాలన్నారు. మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్, నాయకులు వెంకట్ రెడ్డి, సంతోష్ రెడ్డి, గంగారెడ్డి, దస్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

ధర్పల్లి: కొట్టాల్‌పల్లిలో శనివారం కాంగ్రెస్ నేతలు ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాయకులు బాల్ నర్సయ్య, కృష్ణ, రాజేందర్, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పథకాలు చూసి ఓటెయ్యండి: నగేశ్ రెడ్డి

డిచ్‌పల్లి: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కె. నగేష్‌రెడ్డి అన్నారు. శనివారం సుద్దపల్లి, ఖిల్లా డిచ్‌పల్లి గ్రామాల్లో ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నగేష్‌రెడ్డి మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలను చూసి జీవన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. నాయకులు కంచెట్టి గంగాధర్, సొసైటీ చైర్మన్ రాంచందర్‌గౌడ్, ఎంపీటీసీ సీహెచ్ నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలి రూ.400 చెల్లిస్తాం

– కాంగ్రెస్ నేత ముప్ప గంగారెడ్డి



మోపాల్(నిజామాబాద్‌రూరల్): కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఉపాధి కూలీలకు రూ.400 కూలి చెల్లిస్తామని కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి పేర్కొన్నారు. శనివారం నర్సింగ్‌పల్లి, ముదక్‌పల్లిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపాధిహామీ కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా పలు సమస్యలు వారి దృష్టికి తెచ్చారు. పదేళ్ల కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలో ఉండి ప్రజా సమస్యలను విస్మరించాయని ఆరోపించారు. ఆగస్ట్ 15 నాటికి రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని, షుగర్ ఫ్యాక్టరీలు తెరిపిస్తామన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్‌డీసీసీబీ డైరెక్టర్ గోర్కంటి లింగం, వైస్ ఎంపీపీ అనిత, ఎంపీటీసీ రాములు, నాయకులు నరహరి, సాయిలు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	70,600	వెండి (కిలో)	84,000
22 క్యారెట్స్	65,120		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	40	60
బెండకాయ	35	50	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	40	70	దోసకాయ	20	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	20	50
బీర్నీసుకాయ	30	60	గోబిగడ్డ	25	50
కాకరకాయ	50	70	గోబిపువ్వు	60	80
వంకాయ	30	60	బీట్‌రూట్	25	50
పాలకూర	25	50	కరివేపాకు	60	80
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	75	చిక్కుడుకాయ	50	75
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ఆ ఒక్కటీ అడక్కు (తెలుగు)-1.30, 4.30,7.30,10.30
స్క్రీన్-2	బాక్(తెలుగు)-10.40,10.35 మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు)-4.45, 7.50, ప్రసన్న వదనం (తెలుగు)-7.30, 10.30
స్క్రీన్-3	బాక్ (తెలుగు) - 1.40, 4.35, 7.30, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఆ ఒక్కటీ అడక్కు (తెలుగు) - 1.35, 7.45, టిల్లు స్క్వేర్(తెలుగు) - 4.30 బాక్ (తెలుగు) - 10.40
స్క్రీన్-2	ది ఫల్ గై (ఇంగ్లీష్) - 11.00, 1.50, 7.20, 10.10, గాడ్జిల్లా ఎక్స్ కాంగ్ (3డీ-తెలుగు)-4.40
స్క్రీన్-3	ప్రసన్నవదనం (తెలుగు) - 1.10,4.15, 10.10, శబరి (తెలుగు)-7.20
స్క్రీన్-4	బాక్(తెలుగు)-1.10, మంజుమ్మల్‌బాయ్స్ (తెలుగు)- 4.20, 7.35, 10.30
దేవి	టిల్లు స్క్వేర్ (తెలుగు)
నటరాజ్	బాక్ తెలుగు)
లలితామహల్	వకీల్‌సాబ్(తెలుగు)
విజయ్	ఆ ఒక్కటీ అడక్కు (తెలుగు)

భారతీయ నూతన చట్టాలపై అవగాహన



ఖలీల్ వాడి: తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ జి.వైజయంతి, నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ పి. లక్ష్మీనర్సయ్య ఆదేశాల మేరకు శనివారం జిల్లా న్యాయ స్థానంలోని సముదాయంలో కొత్త న్యాయ చట్టాలు భారతీయ న్యాయ సహిత్ -2023, భారతీయ నాగరిక్ సురక్షా సన్హిత్-2023, భారతీయ సాక్ష్య అధినియం – 2023లపై నిజామాబాద్ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బూసారపు రాజేష్ గౌడ్, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ పి.లక్ష్మీ నర్సయ్య క్లుప్తంగా అవగాహన కల్పించారు. డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మీనర్సయ్య, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రవిరాజ్, బంటు వసంత్, రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చౌడమ్మ దేవి ఆలయ వార్షికోత్సం

డిచ్‌పల్లి: సాంపల్లి గ్రామంలో శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన చౌడమ్మ దేవి ఆలయ ప్రథమ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఒగ్గు కళాకారులు పాటలతో ఆకట్టుకున్నారు.

(ఫోటోనం.04ఎన్‌జెడ్‌ఐ112-ప్రమాణ స్వీకారం చేస్తున్న సభ్యులు